నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 17°

నాగర్‌కర్నూల్

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntngkl.com పేజీలు : 16

కోనసీమను తలపిస్తున్న పాలమూరు

- దేశ చరిత్రలో ఏ సీఎం చేయని సాహసం రైతులకు 24గంటల కరెంటు
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఎల్లూరు మిషన్ భగీరథ వద్ద మోటరు ప్రారంభం

16



ఎల్లూరు మిషన్ భగీరథ వద్ద పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- శాయిన్‌పల్లిలో ఊరచెరువుకు మోటర్ల ద్వారా నీటి పంపిణీ ప్రారంభం

16



మోటరును ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

- అందుబాటులోకి 181 హెల్ప్‌లైన్ సేవలు
- మేడ్చల్‌లో ప్రధాన కేంద్రం ఏర్పాటు
- రాష్ట్రమంతటా అమలుకు ఆదేశాలు
- ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు
- ఈవ్‌టీజింగ్, లైంగికదాడులు, వేధింపులు అరికట్టేందుకు చర్యలు
- బాధితుల వివరాలు గోప్యంగా ఉంచనున్న అధికారులు
- ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు
- ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్న ప్రతినిధులు
- మహిళకు రక్షణగా నిలుస్తున్న టీఆర్ఎస్ సర్కారు

6



ఆమెకు.. అండగా

మహిళల రక్షణకు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది.. వారిపై జరుగుతున్న లైంగికదాడులు, వేధింపుల నుంచి విముక్తి కల్పించేందుకు చర్యలు చేపట్టింది.. ఇందులో భాగంగా ప్రత్యేకంగా 181 హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసి, పాఠశాల విద్యార్థినుల నుంచి వృద్ధుల వరకు ఈ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించింది.. మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రభుత్వం మహిళల కోసం అందించే సహాయ, సహకారాలను సులభతరంగా తెలుసుకునేలా 181కు రూపకల్పన చేసింది.. వేధింపులకు గురవుతున్న మహిళలు హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేస్తే, వారి సమస్యను పరిష్కరించడంతో పాటు సదరు మహిళ వివరాలను గోప్యంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నది..

– నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



వట్టెం ఆలయ ప్రాంగణంలో కిక్కిరిసిన జనం

నూతన.. సంబురం

- కొత్త ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..
- ఉత్సాహంగా సాగిన వేడుకలు
- కిటకిటలాడిన ఆలయాలు
- జనసంద్రమైన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మయూరి పార్క్
- యువతీ యువకుల కేరింతలు..

లోపలి పేజీల్లో

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com



SENIOR INTER

విజేత

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x})$ = $\frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2} = N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6[th] term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6


Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$



INTER SPECIAL
MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30 - 40	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	fid_i^2
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$fi \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0 - 10	10 - 20	20 - 30	30 - 40	40 - 50	50 - 60	60 - 70
Num- suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

నిరంతర విద్యుత్ సరఫరాపై హర్షం

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- మంత్రి జూపల్లి కృష్ణారావుని సన్మానించిన రైతులు



కొల్లాపూర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు



కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావును సన్మానిస్తున్న దృశ్యం

కొల్లాపూర్ నమస్తే తెలంగాణ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం అర్ధరాత్రి నుంచి రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయడంపై కొల్లాపూర్‌లో రైతులు సోమవారం పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ముందుగా పట్టణంలోని ఎన్టీయార్ చౌరస్తాలో మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి రైతులు పాలాభిషేకం నిర్వహించారు. అలాగే మంత్రి జూపల్లిని కూడా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రైతులు పెబ్బేటి కృష్ణయ్య, మేకల రాముడు, పెద్దూరిలక్ష్మయ్య, వెంకటస్వామి, రామకృష్ణ, కొమ్మురాముడు, భజనసత్యం, నాగన్న, మేకలబాలస్వామి, స్వామిరెడ్డి, బెల్లం శ్రీను, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎగ్బాల్, మాజీ వైస్ చైర్మన్ జాఫర్, రాజేష్, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షడు పిన్నంశెట్టి బాలు, టీఆర్‌ఎస్ నాయకులు వేణుగోపాల్‌యాదవ్, వెంకటస్వామిగౌడ్, వెంకటయ్య, సుదర్శన్‌గౌడ్, బండల వెంకటస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

అమ్రాబాద్ : రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని టీఆర్‌ఎస్ టౌన్ యూత్ అధ్యక్షుడు జావాద్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నాడు టీఆర్‌ఎస్ కార్యాలయంలో అయన విలేకరుల పమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత రైతాంగానికి నిరంతర విద్యుత్ అందిస్తున్న ఘనత దేశంలో ఒక్క సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అదే విధంగా వచ్చే వానాకాలం నుంచి ఎరరాకు 4వేలు రెండు పంటలకు ఎనిమిది వేలు పెట్టుబడిగా ఇచ్చేందుకు తీసుకున్నా నిర్ణయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్, గువ్వల చిత్రపటాలకు..

రైతుల కరెంట్ కష్టాలను చూసి సీఎం కేసీఆర్ నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేయడం అభినందనీయం అని, నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని టీఆర్‌ఎస్ మండల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిత్రపటాలకు స్థానిక సబ్‌స్టేషన్‌లో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభి, శ్యామ్, ఓంకార్, రాము, అనంతరాములు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల చిత్రపటాలకు పాలాభిషేకం



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ప్రజల కోసమే ఫ్రెండ్లీ పోలీసింగ్

- నూతన సంవత్సర వేడుకల్లో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

నాగర్‌కర్నూల్ రూరల్ : ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, ప్రజలకు చేరువయ్యేందుకే ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ సహాయా సహాకారాలు అందించాలని కోరారు. అనంతరం జిల్లాలో సీఐలుగా పదోన్నతి పొందిన నాగర్‌కర్నూల్, అమ్రాబాద్, సిద్దాపూర్, ఎస్పీ కార్యాలయం, అచ్చంపేట ఎస్‌ఐలు వెంకట్‌రెడ్డి, జహంగీర్, బాబ్యానాయక్, కణకయ్య, అనుదీప్‌లకు పదోన్నతి చిహ్నాలను యూనిఫాంపై ఎస్పీ అలంకరించి అభినందించారు. పెరిగిన పదోన్నతితో గౌరవంతో పాటు బాధ్యతలు కూడా మరిన్ని పెరుగుతాయని, సదా ప్రజాసేవ కోసం అంకితం కావాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ జోగుల చెన్నయ్య, కల్వకుర్తి, అచ్చంపేట డీఎస్పీలు ఎల్‌సీ నాయక్, రవికుమార్, జిల్లాలోని సీఐలు, ఎస్‌ఐ పురుషోత్తం పాల్గొన్నారు.

బాలికలు బాగా చదువుకోవాలి

ఆశ్రమంలో కల్పిస్తున్న వసతి, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాలికలు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. మండలంలోని కొల్లాపూర్ చౌరస్తాలో ఉన్న జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ (అరక్షిత బాలికల నిలయం)లో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బాలికలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థినులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, వాసవీ క్లబ్ మండలాధ్యక్షుడు ప్రసాద్, హకీం విశ్వనాథం పాల్గొన్నారు.



అరక్షిత బాలికల నిలయంలో..

జనరల్ నాలెడ్జిపై పట్టు సాధించాలి

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- గురుకుల విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం



కొల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : విద్యార్థినులు జనరల్ నాలెడ్జిపై పట్టు సాధించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఎస్సీ గురుకుల బాలికల రెసిడెన్సియల్ పాఠశాలను మంత్రి పరిశీలించారు. నూతన సంవత్సరం ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి విద్యార్థినులకు తినిపించారు. అనంతరం అక్కడే విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ వచ్చినందుకే ఈ గురుకుల పాఠశాల ఇక్కడికి వచ్చిందన్నారు. వచ్చిన తెలంగాణ కూడా కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేయటం వల్లనే సిద్ధించిందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కాపీ కొట్టి పరీక్షలో పాసైతే ఎలాంటి ప్రయోజనం ఉండదని, స్వయంగా పరీక్ష రాసి పైకి రావాలని సూచించారు. ప్రపంచం, సృష్టి, ధైర్యసాహసాలు, గొప్పవాళ్ల చరిత్ర, నీతి, విలువలపై పట్టు సాధించాలని సూచించారు. అంతకు ముందు మెనూ ప్రకారం భోజనం తయారు చేస్తున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చదువులో విద్యార్థినుల సామర్యాన్ని పరీక్షించడం కోసం పలు ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో తాలూకా ప్రత్యేక అధికారి కృష్ణయ్య, ప్రిన్స్‌పాల్ పాండునాయక్, నాయకులు రాజేష్, శేఖర్‌రెడ్డి, ఎగ్బాల్, రహీం, విండో చైర్మన్ రఘుపతిరావు, పిన్నంశెట్టిబాలు, బోరెల్లి మహేష్, కట్టా రాజేందర్‌గౌడ్, రాందాసు, చంద్రశేఖరాచారి, చంద్రశేఖర్‌శెట్టి, నరసింహ, శ్రీనువాసులునాయుడు, మంత్రి రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు రెడ్డి సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : పాలమూరు రెడ్డి సేవా సమితి కల్వకుర్తి నియోజకవర్గ సమావేశంలో నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. రెడ్డి సేవా సమితి కల్వకుర్తి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడిగా తలసాని లక్మారెడ్డి, అధ్యక్షుడిగా పసుల శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ధ్యాప వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మోహన్‌రెడ్డి, మామిడాల అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుడుముల శేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా చింతల యాదగిరిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా కృష్ణారెడ్డి, నారాయణ, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీధర్‌రెడ్డి, ముఖ్య సలహాదారులుగా యెన్నం అంజన్‌రెడ్డి, డాక్టర్ దామోదర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, పాండు రంగారెడ్డి, రామకృష్ణారెడ్డిలను నియమించారు. పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కల్వకుర్తి రెడ్డి సేవా సమితి నియోజకవర్గ కమిటీ సభ్యులు

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

- ఇళ్ల ముందు రంగ వల్లులు
- నూతన సంవత్సరానికి ఘన స్వాగతం
- కేక్‌కట్ చేసి సంబురాలు



అచ్చంపేటటౌన్: ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

అచ్చంపేటటౌన్: ఆంగ్ల నూతన సంవత్సరం 2018కి అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి 12గంటలు దాటిన వెంటనే యువకులు కేక్‌లు కట్ చేసి, నృత్యాలు చేస్తూ నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. సోమవారం ఉదయం ఇళ్ల ముందు మహిళలు రంగురంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అచ్చంపటే పట్టణంలోని జైశభరీష ఆశ్రమంలో అయ్యప్ప స్వాములు కేక్‌ను కట్ చేశారు. ప్లాస్టిక్ నిషేధించి స్వచ్ఛ శబరిమల, స్వచ్ఛ అచ్చంపేటకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ గోపిశెట్టి శివ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో కాలనీకి చెందిన దాదాపు 150 మంది మహిళలు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు రాములుగౌడ్, మల్లయ్య పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

మండలంలో ప్రజలు 2018 నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్31 ఆదివారం అర్ధరాత్రి వరకు జాగరణ చేస్తూ విందులు, వినోదాలతో ఆనందంగా కాలక్షేపం చేసి అర్ధరాత్రి 12 దాటిన వెంటనే ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు,

ముగ్గులతో ఆహ్వానం..

అమ్రాబాద్ రూరల్ : కొత్త సంవత్సరానికి చిన్నపెద్దలు అందరూ కలిసి స్వాగతం పలుకుతూ సంబురాలు జరుపుకున్నారు. మండంలోని అన్ని గ్రామాల్లో ఆడపడుచులు ఉదయాన్నే ఇంటిముందర రంగు రంగుల ముగ్గులతో ఇంటిముందు అలంకరించుకున్నారు. పిల్లపాలతో సహ చలినిసైతం లెక్కచేయకుండ ఉదాయన్నే ముగ్గులు వేస్తూ నూతన సంవత్సరనికి ఆహ్వానం పలుకారు.

లింగాలలో..

మండలంలో నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సింగిల్ విండో కార్యాయలంలో చైర్మెన్ కొండల్‌రావు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఎంపీపీ చీర్ల మంజుల, జడ్పీటీసీ మాకం పార్వతమ్మ, వైస్‌ఎంపీపీ కిషన్‌నాయక్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాకం తిర్పతయ్య మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన యువతులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మెన్ వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు నారాయణగౌడ్, టీఆర్‌ఎస్ నాయకులు రవి శంకర్, హన్మంత్‌రెడ్డి, మాధవులు, నాగిరెడ్డి,మన్సూర్, బంగారయ్య పాల్గొన్నారు.



పదర : ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

బల్మూరులో..

మండలంలోని గ్రామాల్లో సోమవారం 2017నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జర్పుకున్నారు. ఉదయం నుంచి యువకులు, చిన్నాపెద్ద అనే తారతమ్యం లేకుండా ఒక్కరికొకరు శుభాకాంక్షలను చెప్పుకున్నారు. అచ్చంపేట మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కరుణాకర్‌రావు, జడ్పీటీసీ ధర్మానాయక్, టీఆర్‌ఎస్ నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



అచ్చంపేటటౌన్: ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు



అచ్చంపేటటౌన్ : కేక్ కట్ చేసి, ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేస్తున్న అయ్యప్ప స్వాములు



అచ్చంపేట : కేక్ కట్ చేస్తున్న మహిళలు



మన్ననూర్‌లో పిల్లతో కలిసి ముగ్గులు వేస్తున్న గృహిణి



లింగాల : పీఏసీఎస్‌లో కేక్ కట్ చేస్తున్న చైర్మన్

24 గంటల విద్యుత్‌పై ..
రైతుల హర్షం

పదర : నూతన సంవత్సర కానుకగా రైతులకు 24గంటల విద్యుత్ ఇవ్వడంతో మండల రైతులు సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు సోమవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. రైతుల పంటలకు పెట్టుబడి కోసం ఎకరాకు రెండు పంటలకు 8వేల చొప్పున రైతుల ఖాతాలో జమచేయనున్నారని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజు, శంఖర్, ముత్యాలు, వెంకటయ్య, తిర్పతయ్య, నారయ్య, చంద్రయ్య, పాలెంకులు, నిరంజన్, పెద్దిరాజు, ఎల్లయ్య,అజయ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

అచ్చంపేట

ntnews.com ntngkl.com

నియోజకవర్గ ప్రజలు
సుఖః సంతోషాలతో జీవించాలి

- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

అచ్చంపేట, నమస్తే తెలంగాణ: నియోజకవర్గ ప్రజలకు అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం రాత్రి పట్టణంలోని చరితసాయి దవాఖాన ముందు రాంరహీం సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నూతన సంవత్సర కేక్‌కట్ చేశారు. అనంతరం కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో నియోజకవర్గంలోని ప్రజలు సుఖః సంతోషాలతో జీవించాలని ఆకాక్షించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంతో రాష్ట్రం మరింత అభివృద్ధిలో ముందుకు వెళ్లనుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తారాసింగ్, కౌన్సిలర్ విష్ణుమూర్తి, హరీష్‌కుమార్, జలీల్, విష్ణువర్ధన్‌రెడ్డి, రహమత్, అంతటిశివ, శంకర్‌మాదిగ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని పలు చర్చీలు, ఆలయాలలో కొత్త ఏడాది వేడుకలు నిర్వహించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

పదర : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నివాసంలో సోమవారం మండల నాయకులు తిమ్మసాని వెంకటయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పడిన పదర మండలంలోని వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ త్వరలోనే మండల కేంద్రంలో పల్లే నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించి కొన్ని ప్రభుత్వ భవనాలకు భూమి పూజ నిర్వహిస్తానని తెలిపారు.నీటి సమస్యను త్వరాలోనే తీర్చుతానని హమి ఇచ్చారు.

బాధిత కుటుంబానికి..
రూ. 5 వేలు ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న తిప్పర్తి నర్సింహారెడ్డి

ఉప్పునుంతల : మండల కేంద్రానికి చెందిన బర్ల మంజుల అనే వివాహిత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 26న మృతి చెందింది. మృతిచెందిన మంజులకు చిన్న పాప ఉంది. చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకున్న ఆ పాపను నాయనమ్మ పెంచుతుంది. పేదరికంతో భాదపడుతున్న బాధిత కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం వారిని ఆదుకోవాలనే ఆలోచనతో సాయంత్రం ఎంపీపీ భర్త టీఆర్‌ఎస్ మండల నాయకుడు తిప్పర్తి నర్సింహారెడ్డి తన వంతుగా రూ. 5 వేల నగదును మృతురాలి అత్తమామలు వెంకటమ్మ, పెద్దరాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక సర్పంచ్ భర్త వెంకటయ్య, టీఆర్‌ఎస్ నాయకులు సీహెచ్ సుధాకర్, చిన్న జంగయ్య, శేఖర్, ఎల్లయ్య యాదవ్ శ్రీశైలం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిస్ట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

అచ్చంపేట, నమస్తే తెలంగాణ: పట్టణంలో సోమవారం నియోజకవర్గంలోని ఆర్టిస్టులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమస్యలపై చర్చించిన అనంతరం ఆర్ట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రేమ్, ఉపాధ్యక్షుడిగా జహంగీర్, ప్రధానకార్యదర్శిగా బొంత వెంకటయ్య, కొశాధికారిగా కేశవులు, ప్రచార కార్యదర్శిగా రాము, సలహాదారులుగా జైపాల్, బాబు, సభ్యులుగా చంద్ర, చిరు, సుభాష్, మల్లేష్, సురేష్, సతీష్ ఎన్నుకున్నారు.



నూతన కార్యవర్గం సభ్యులు


మంత్రి జూపల్లికి పూల బొకే అందజేస్తున్న సీఐ శ్రీనివాస్‌రావు

మంత్రి జూపల్లికి శుభాకాంక్షలు తెలిపిన సీఐ

కొల్లాపూర్ నమస్తేతెలంగాణ: నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు కొల్లాపూర్ సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్‌ఐ సత్యనారాయణలు పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు టీఆర్‌ఎస్ నాయకులు రహీం, రఘుపతిరావు,ఎక్బాల్,జాఫర్,వెంకటేశ్వర్లు, మహేష్, చంద్రశేఖర్‌శెట్టి, కట్టారాజేందర్‌గౌడ్, రమేష్, అహ్మద్‌గోరి, మేకలరాముడు, మేకల సాయిలు, సురేందర్‌రావు, తిరుపతిరావు, నరసింహ్మా, రెడ్డి సత్యం, సుదర్శన్‌గౌడ్, శ్రీనువాసులునాయుడు, పసుపులనరసింహ, చంద్రశేఖరాచారి, వెంకటస్వామిగౌడ్ తదితరు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

మాలమహానాడు మండల కమిటీ ఎన్నిక

కోడేరు : మాలమహానాడు కోడేరు మండల నూతన కమిటీని సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్రీను ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అవుట చిన్న నిరంజన్, ఉపాధ్యక్షుడిగా మారెడు నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంటుగా జెట్టి వెంకటస్వామి, అధికార ప్రతినిధిగా పబ్బతి రంగదాసు, ప్రధానకార్యదర్శిగా శంకర్, సహాయకార్యదర్శిగా చెన్నరాయుడు, కోశాధికారిగా కృష్ణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మహానందితో పాటు మరో 10 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

వైద్య శిబిరం విజయవంతం


రోగులను పరీక్షిస్తున్న డాక్టర్లు

పెద్దకొత్తపల్లి : మండలంలోని వెన్నచెర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంవిజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చురుకుగా మహిళా సమాఖ్య భవనం పనులు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వెనకాల రూ.32లక్షల వ్యయంతో చేపట్టిన మండల మహిళా సమాఖ్య భవన సముదాయ పనులు చురుకుగా జరుగుతున్నాయి. 22 పిల్లర్లతో గ్రౌండ్ ఫ్లోర్, రెండో ఫ్లోర్‌తో నిర్మాణ పనులు జరిగాయి. పై ఫ్లోర్‌లో ఆరు గదులు, కింది ఫ్లోర్‌లో మూడు గదులు, ఒక హాల్‌ను నిర్మించారు. కింది ఫ్లోర్‌లో ఇసుకతో గోడలు నిర్మాణం జరిగాయి. పై ఫ్లోర్‌లో గోడలు నిర్మాణం జరగాల్సి ఉంది. నిర్మాణం పూర్తయితే మండల సమాఖ్య భవనానికి అద్దె బెడద తప్పుతుంది.


నిర్మాణంలో ఉన్న మండల మహిళా సమాఖ్య భవనం

కొత్త సంవత్సర సంబురం

- కొత్త ఏడాదికి ఘన స్వాగతం
- ఇళ్ల ముందు రంగ వల్లులు
- కేక్ కట్ చేసిన యువకులు
- కిక్కిరిసిన ఆలయాలు


కోడేరు: యువకులతో కలిసి నూతనసంవత్సరం వేడుకల్లో పాల్గొన్న ఎస్‌ఐ షేక్‌షఫీ

కోడేరు : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు యువకులు ఘనంగా జరుపుకున్నారు. కోడేరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్థానిక ఎస్‌ఐ షేక్‌షఫీ కేక్ కట్ చేశారు. అనంతరం యువకులు గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే కోడేరులోని బేతెల్ గాస్పెల్ చర్చిలో పాస్టర్ నవనీతం కేక్ కట్ చేశారు. అదేవిధంగా కోడేరు ఎస్సీకాలనీలో లిటిల్ సోల్జర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం వేడుకలకు ఎస్‌ఐ షేక్‌షఫీ పాల్గొని కేక్ చేసి యువకులతో సంబురాలు జరుపుకున్నారు.


పెంట్లవెల్లి : ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

మండలంలోని ఎత్తం గ్రామంలోని చర్చిలో క్రిస్టియన్లు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. యువకులు, ప్రజలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు ఒకరికి ఒకరు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ షేక్‌షఫీ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖఃశంతోషాలతో మెలుగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఇళ్లముందు వాకిళ్లలో నూతన సంవత్సరం శుభాకాంక్షలకు సంబంధించిన ముగ్గులు రాతలు వేసి ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఆలయాలు కిటకిట

మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి, కల్వకోల్, పెద్దకారుపాముల, గ్రామాల్లోని ఆలయాల్లో సోమవారం భక్తులు ప్రజలు ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. ప్రజల రద్దీతో ఆలయాలు కిటకిటలాడాయి.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

పెంట్లవెల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం పిల్లలు, పెద్దలు, యువకులు పెద్దత్తున సంబురాలు చేసుకున్నారు. ఉదయం నుంచే మటన్, చికెన్ సెంటర్లలో యువకులు కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. బేకరీ షాపులలో కేకులు, కూల్ డ్రింక్స్ కొనుగోలు చేయడానికి ఉత్సాహం చూపారు. సోమవారం ఇండ్ల ముందు రంగవల్లులద్దేందుకు మహిళలు యువతులు, లేడీస్ కార్నర్‌లలో రంగులు, కొనుగోలు చేసేందుకు గుమిగూడికనిపించారు. సోమవారం ఉదయం ఇళ్ల ముందు రంగవల్లులు వేశారు.

నిరుపయోగంగా.. పెంట్లవెల్లి బస్టాండ్

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- గార్ధభాలకు నిలయంగా మారిన వైనం
- రెండు దశాబ్దాలుగా పట్టించుకోని అధికారులు


బస్టాండ్ ఆవరణలో గాడిదలను కట్టేసిన దేశ దిమ్మరులు


బస్టాండ్‌లో ప్రైవేటు వాహనాలు నిలిపిన దృశ్యం

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం 20 ఏండ్ల క్రితం ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌ను నిర్మించారు. దాదాపు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించారు. ఎంతో ఆర్భాటంగా నిర్మించిన బస్టాండ్ మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. ప్రారంభించిన నెల రోజుల్లోనే బస్సులు బస్టాండ్‌లోకి రాకపోకలను మరిచిపోయాయి. అప్పట్లో నాగర్‌కర్నూల్ డిపో పరిధిలో ఉన్న ఈ బస్టాండ్‌లో కొల్లాపూర్ కంట్రోలర్‌ను ఇన్‌చార్జిగా నియమించారు. ఇన్‌చార్జిగా ఉన్న కంట్రోలర్ కొద్దిరోజులు విధులు నిర్వహించి తిరిగి యథాస్థానానికి వెళ్లారు. అప్పటి నుంచి బస్టాండ్‌లోకి రావాల్సిన బస్సులు రోడ్డుమీదనే ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవడం ప్రారంభించాయి. దీంతో అప్పటి నుంచి బస్టాండ్ నిరుపయోగంగా మారింది. నూతన మండలంగా ఏర్పడ్డ పెంట్లవెల్లికి ప్రతి రోజు చుట్టూ పక్కల గ్రామాలు కొండూరు, జటప్రోల్, మల్లేశ్వరం, మంచాలకట్ట మాధవస్వామినగర్, ఎంగంపల్లి తండా ప్రజలే గాక కొల్లాపూర్ మండలానికి చెందిన రామాపురం, చింతలపల్లి గ్రామాల ప్రజలు కూడా వివిధ పనుల నిమిత్తం పెంట్లవెల్లికి నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో రోడ్డుమీదే బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండైనా వానైనా రోడ్డుపై నిలిచి ఉండడంతో అలసట అనిపిస్తే చుట్టుపక్కల ఉన్న హోటళ్లు, వివిధ దుకాణాల ముందు సేదదీరడం తప్ప చేసేదేమీ లేక ఉసూరుమంటూ అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తంచేస్తున్నారు. ప్రయాణికుల కోసం నిర్మించిన బస్టాండ్‌ను ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోకుండా వినియోగంలోకి తీసుకురాకపోవడం దురదృష్టకరం. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు బస్టాండ్ ఆవరణను కబ్జా చేసుకొని డబ్బాలు వేసుకోవడం, షాపులు నిర్మించుకోవడం జరిగింది. వీటిని తొలగించేందుకు స్థానికులు పలుమార్లు ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా బస్టాండ్‌ను ఎవరూ పట్టించుకోకపోవడంతో చుట్టూ సర్కార్ తుమ్మ చెట్టు పెరిగిపోవడంతో పాటు చుట్టుముట్టున్న నివాస గృహాల నుంచి మురుగు నీరు చేరి వరాహాలకు అడ్డాగా మారింది. అంతే కాకుండా రాత్రిళ్లు ఈ బస్టాండ్ అసాంఘీక కార్యక్రమాలకు నిలయంగా మారిందని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు లోపలికి రాకుండాపోవడంతో ప్రైవేటు వాహనాలకు, ఆటోలకు శాశ్వత అడ్డాగా మారింది. కొద్దిరోజుల క్రితం బస్టాండ్ చుట్టూ ఉన్న కంపచెట్లుతొలగించి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకువస్తున్నామని ప్రచారం సాగింది. దీంతో బస్టాండ్‌కు మంచిరోజులు వచ్చాయని ప్రయాణీకులు సంతోషం వ్యక్తం చేశారు. కానీ ఎన్నిరోజులు ఎదురుచూసినా బస్టాండ్ యథాస్థితిలోనే ఉండడంతో ప్రయాణీకులు తప్పుడు ప్రచారాలకు మోసపోయామని గ్రహించారు.

గాడిదలకు అడ్డాగా మారిన బస్టాండ్

ఆర్టీసీ బస్టాండ్ ప్రైవేట్ వాహనాలకే కాక గాడిదలను కట్టేసేందుకు కూడా అడ్డాగా మారింది. ఈ గాడిదల యజమానులైన దేశ దిమ్మరులు అక్కడే బస్టాండ్ ఆవరణలోనే నివాసం ఏర్పాటుచేసుకొని ప్రజలకు కావాల్సిన నిత్యావసర వస్తువులు గొడ్డళ్లు, కొడవళ్లు తయారుచేయడం, ఉన్న వాటికి సానపట్టడం వంటి పనులు చేసుకుంటున్నారు. బస్సులు రాకపోయినా కనీసం దేశాలు తిరుగుతూ పొట్టపోసుకునే వారికైనా ఉపయోగపడుతుందని పలువురు అంటున్నారు.

త్వరలో బస్టాండ్‌ను వినియోగంలోకి తెస్తాం
- రాజగోపాల్, డిపో మేనేజర్

పెంట్లవెల్లిలో ప్రయాణీకులకోసం నిర్మించిన బస్టాండ్‌ను త్వరలో వినియోగంలోకి తీసుకురావడానికి పై అధికారులకు విన్నవించాము. జిల్లా ఉన్నతాధికారికి ఈ విషయంపై వివరించడం జరిగింది. త్వరలోనే పరిశీలించి నిర్ణయం తీసుకుందామని చెప్పారు.

ఆమెకు అండగా..

- అందుబాటులోకి..
  181 హెల్ప్‌లైన్ సేవలు
- మేడ్చల్‌లో ప్రధాన కేంద్రం ఏర్పాటు
- రాష్ట్రమంతటా అమలుకు ఆదేశాలు
- ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు
- ఈవ్‌టీజింగ్, లైంగికదాడులు, వేధింపులు అరికట్టేందుకు చర్యలు
- బాధితుల వివరాలు గోప్యంగా ఉంచనున్న అధికారులు
- ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణ చర్యలు
- ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్న ప్రతినిధులు
- మహిళకు రక్షణగా నిలుస్తున్న టీఆర్‌ఎస్ సర్కారు



నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : మహిళలను కంటికి రెప్పలా కాపాడేందుకు టీఆర్‌ఎస్ ప్ర భుత్వం మరిన్ని సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. మహిళలకు సేవలు అదించేందుకు ప్రైవేటు సంస్థలపై ఆధారపడకుండా పూర్తిగా ప్రభుత్వ నిధులతో 181 హెల్ప్‌లైన్‌ను ప్రవేశపెట్టింది. అలాగే ప్రభుత్వం మ హిళల కోసం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాల వివరాలు, వారు ఎదుర్కొనే సమస్యలను 181 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా పరిష్కరించుకోవచ్చు.

మేడ్చల్‌లో హెల్ప్‌లైన్ కేంద్రం

181 సేవలను రాష్ట్రమంతట అందించేందుకు మేడ్చే ల్ జిల్లా కేంద్రంలో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. స్త్రీలు ఎదుర్కొనే వేధింపులు, దాడులు, గృహహింస, వరకట్నం సమస్యలు, అక్రమ రవాణా, ఈవ్‌టీజింగ్‌లు, లైంగిక దాడులు వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ సేవలను అమలు చేస్తున్నది. వీటితోపాటు ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాల సమాచారాలను, వాటి లాభాలను, పథకాల దరఖాస్తుల్లో ఎదురయ్యే సమస్యలను ఈ టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చు.

సమాచారంతో తక్షణ చర్యలు

షీటీం సేవలను ప్రభుత్వం మరింత విస్తృతం చేయనున్నది. ఈవ్‌టీజింగ్‌ను అరికట్టేందుకు 181 హెల్ప్‌లైన్‌ను వినియోగించనున్నది. పోకిరీల ద్వారా వేధిపులకు గురవుతున్న మహిళలు 181కు ఫోన్ చేసి వివరాలు చెప్పొచ్చు. బాధితురాలు అందించిన వివరాలు, ఏ ఊరు, ఏ వీధి, ఎక్కడా ఎన్ని రోజుల నుంచి వేధిస్తున్నారనే వివరాలను హెల్ప్‌లైన్ ప్రతినిధులు నమోదు చేసుకుంటారు. వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తారు. పోలీసులు క్షణాల్లో ఆ ప్రదేశానికి చేరుకొని, వేధింపులు ఎదుర్కొంటున్న మహిళకు రక్షణ కల్పించి పోకిరీలను అదుపులోకి తీసుకుంటారు. బాధితురాలు అందించిన ఫిర్యాదు మేరకు నిందుతుడిని విచారించిన అనంతరం, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. హెల్ప్‌లైన్‌ను ఆశ్రయించిన బాధితురాలికి సిబ్బంది మళ్లీ ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా అనే వివరాలను తెలుసుకుంటారు.

వృద్ధ మహిళలకు భరోసా

కుటుంబ సభ్యుల ఆదరణ కోల్పోయిన వృద్ధ మహిళలకు, ఒంటరి మహిళలను హెల్ప్‌లైన్ ద్వారా ఆదుకుంటారు. బాధితులు అందించిన ఫోన్ నంబర్, అడ్రస్ వివరాల సహాయంతో అధికారుల స్వయంగా వెళ్లి వారిని కలుస్తారు. అక్కడి పరిస్థితులు, సమస్యలను గమనించిన అధికారులు ప్రభుత్వం నుంచి కల్పించే సహాయ సహకారాలను వివరిస్తారు. వృద్ధ మహిళల కోరిక మేరకు వారికి నివాస సదుపాయం కల్పించడం, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, ఏ ఆధారం లేకపోతే వృద్ధాశ్రమంలో చేర్పించడం వంటి చర్యలు చేపడుతారు. ఒంటరిగా ఉన్న మహిళలకు పింఛన్ అందించడంతో పాటు జీవనోపాధి కోసం రుణాలు అందిస్తారు.

ఒక్క కాల్ తో అన్ని వివరాలు

ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందించేందుకు 181 హెల్ప్‌లైన్ చర్యలు చేపడుతుంది. సంక్షేమ పథకాలను ఎలా పొందాలి, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎదురయ్యే సమస్యలను ఎలా అధిమించాలి వంటి వివరాలు సంక్షిప్తంగా వివరిస్తారు. లబ్ధిదారులు పథకాలను పొందే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వాటి పరిష్కార మార్గాలను తెలియజేస్తారు. అధికారులు అవకతవకలకు పాల్పడినా హెల్ప్‌లైన్ సిబ్బందికి సమాచారాన్ని చేరవేయొచ్చు.

2018 అభివృద్ధి సంవత్సరంగా

గుర్తింపు పొందాలి

- అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- నిరంజన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న నాయకులు



నూతన సంవత్సరం సందర్భంగా నిరంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

వనపర్తి నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి : 2018 నూతన సంవత్సరం అభివృద్ధిలో మరింత ముందుకు దూసుక పోవాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సంవత్సరం అభివృద్ధి సంవత్సరంగా గుర్తింపు పొందాలని ఆయన అకాక్షించారు.గత ఏడాది అనుభవాలను నెమరు వేసుకుంటూ మరింత ఉత్సాహంతో ముందుకు పోవాలని ఆయన సూచించారు. సోమవారం జనవరి 1, 2018 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రంలోని నిరంజన్‌రెడ్డి గృహంలో అభిమానులు. .నాయకుల మధ్య కేక్ కట్ సంబురాలు జరపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే మరింత ఎక్కు వగా ప్రజలకు ఈ నూతన సంవత్సరం వనరులను..వసతుల కల్పనలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ప్రతి మనిషి అభివృద్ధిని కోరుకుంటూ ముందుకు సాగాలని, ఉన్న అవకాశాలను ఉపయోగించు కుంటూనే, కొత్త అంశాలపై దృష్టి పెట్టి మార్పు కోసం ప్రయత్నించాల న్నారు. ప్రధానంగా సాగునీటి కల్పనలతోపాటు, ఇతర అన్ని రంగా ల్లోను రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి వైపు పయనిస్తున్నాయన్నారు. గడచిన రెండేళ్లుగా సాగునీటి రంగంలో వాటి ఫలితాలను సహితం ప్రజలు అందుకుంటున్నారని చెప్పారు. మున్ముం దు మరిన్ని సాగునీటి సౌకర్యాలతో నియోజకవర్గంలో వ్యవసాయ సాగుబడులు వినియోగంలోకి రాబోతున్నాయని నిరంజన్‌రెడ్డి అశా భావం వ్యక్తం చేశారు. అవకాశం ఉన్న ప్రతి పల్లెకు..ప్రతి ఎకరాకు నీరుపారించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. రైతులకు నిరంతరాయంగా 24 గంటల కరెంటును సీఎం కేసీఆర్ సాహసోపే తంగా అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయంతోపాటు ఇతర అన్ని రంగాలకు కూడా నిరంతర విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఇలా తొందరలోనే 3ఏళ్ల కొత్త రాష్ట్రంలో 24 గంటల త్రీ ఫేస్ కరెంట్‌ను ఇస్తారని ఎవరు ఊహించలేదన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం అభివృద్ధి ప్రణాళికలతో ముఖ్యమంత్రి ధైర్యంగా ముందుకు సాగుతున్నారని, ఇందుకు ప్రజలు సహితం సీఎంకు బాసటగా నిలవా లని నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేశ్ గౌడ్, జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, పట్టణ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గట్టు యాదవ్, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మాణిక్యం, నాయకులు లోకనాథ్ రెడ్డి, బి.వెంకట్రావు, బీచుపల్లి యాదవ్ పాల్గొన్నారు.

కల్వకుర్తి

ntnews.com ntngkl.com



స్పోర్ట్స్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి

స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలి

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలని శాసనమండలి సభ్యులు కశిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్ స్టోర్‌ను ఎమ్మెల్సీ కశిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, పర్వతాలు, మోహన్ రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, విజయ్‌గౌడ్, గిరి పర్వతాలు, ఎస్‌ఐ రాఘవేంద ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భజన పోటీల్లో వెల్దండ కళాకారుల ప్రతిభ



భజన చేస్తున్న వెల్దండ వీరబ్రహ్మేంద్రస్వామి భజనమండలి సభ్యులు

వెల్దండ : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ హనుమాస్‌పల్లి పిరమిడ్ ద్యాన కేంద్రం వద్ద నిర్వహించిన రాష్ట్ర స్థాయి భక్తి భజన పోటీల్లో వెల్దండ మండలానికి చెందిన వీర బ్రహ్మేంద్రస్వామి భక్తి భజన మండలి కళాకారులు ప్రతిభను కనభరిచారు. భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో భజన కీర్తనలు ఆలపించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. భజన పోటీల్లో ప్రతిభ కనభర్చిన కళాకారులు బాలయ్య, రామాచారి, బాలస్వామిగౌడ్, నాగయ్యగౌడ్, అంజయ్య, వెంకటయ్య, పద్మ, కమల ను నిర్వహకులు అభినందించి జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వెల్దండ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి మిర్యాల రాజయ్య, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యుత్ వైర్లు తెగిపడి గడ్డివాము దగ్ధం



విద్యుత్‌వైర్లు తెగి పడటంతో దగ్ధం అవుతున్న గడ్డివాము

ఊర్కొండ : రైతు పొలంలో నుంచి వున్న 11కేవీ విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తెగి క్రింద పడటంతో గడ్డివాము దగ్ధం అయిన సంఘటన మండలంలోని బొమ్మ రాసిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు మండ్ల రామస్వామికి చెందిన వరిగడ్డిని తన వ్యవసాయ పొలంలో కుప్పగా ఏర్పాటు చేసుకోగా, కుప్పపై నుంచి ఉన్న 11 కేవీ విద్యుత్‌లైన్ తెగి కింద పడటంతో మంటలు వ్యాపించి పక్కన ఉన్న గడ్డివాముకు మంటలు వ్యాపించడంతో గడ్డివాము దగ్ధం అయినట్లు వారు తెలిపారు. సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో గడ్డివాము పూర్తిగా దగ్ధం అయినట్లు, గడ్డివాము విలువ సుమారు రూ. 25వేలు ఉంటుందని స్థానికులు తెలిపారు. రైతును ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

- ప్రత్యేక పూజలు చేసిన ప్రజలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు



నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. 2018 ఆకృతిలో విద్యార్థులు

కల్వకుర్తి రూరల్ : కల్వకుర్తి నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఉదయం నుంచే ఆలయాలకు చేరుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కల్వకుర్తి మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలు ఘనం గా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని యూత్ సభ్యులు గ్రామాలలో న్యూయర్ వేడుకలను పురస్కరించుకుని కేకులను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పట్టణాలలో మాదిరిగా చిన్నారులు సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకుని నృత్యాలు చేశారు. సోమవారం నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తు మహిళలు తమ గృహాల ఎదుట చక్కనైనా రంగవల్లులు తీర్చిదిద్దారు.

వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

కల్వకుర్తిటౌన్ : పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం వాసవీ, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవీ క్లబ్ 102ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ జలూరి రమేష్ బాబు నూతన సంవత్సరం కేక్ కట్ చేసి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంత్సరం వాసవీ, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలను విరివిగా నిర్వహించి క్లబ్ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్ సభ్యులు హరికృష్ణ, రమేష్, సురేష్, మనోహర్, లింగం, గోపాల్, చంద్రశేఖర్, హరీష్, ప్రకాశ్, చంద్రయ్య, సౌజన్య, మౌనిక పాల్గొన్నారు.

2018 ఆకృతిలో..

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : వంగూరు మండలం పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. 2018 ఆకృతిలో విద్యార్థులు కూర్చుని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీఈటీ బాలస్వామితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయానికి భక్తుల తాకిడి..

ఊర్కొండ : మండల కేంద్రంలోని ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల ప్రజలే కాక, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో స్వామి వారి సన్నిధి భక్తుల సమూహంతో నిండిపోయింది. ఆలయ అర్చకులు వేకువ జాముననే స్వామి వారికి ప్రత్యేక ఆలంకరణలు చేశారు. ఆనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలోని చర్చిలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ కురుపయ్య, యాదయ్య, దేవయ్య, ప్రమోద్, ఇజ్రాయిల్, రాజు, భాస్కర్, ప్రమోద్, ప్రసాద్, ఆనందం, యోసేపు, బాలయ్య పాల్గొన్నారు.

చారకొండలో..

నూతన సంవత్సర వేడుకలను చారకొండ మండలంలోని ప్రజలు, యువకులు ఆదివారం రాత్రి నుంచి ఉత్సహంగా జరుపుకున్నారు. నృత్యాలు, కేరింతలతో 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్‌చేసి, స్వీట్లు పంచుకుని కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం మహిళలు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరంలో అన్ని శుభాలు కలుగాలని ప్రజలు ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

వెల్దండలో..

వెల్దండ : మండలంలోని అన్ని గ్రామాల్లో 2018 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు నూతన ఉత్సహాలతో జరుపుకున్నారు. గ్రామాల్లో యువతీ, యువకులు నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో ఆదివారం అర్ధరాత్రి 12గంటలకు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే యువతులు, మహిళలు తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పుకున్నారు. అలాగే పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, తాజోద్దీన్, బాలకిష్టయ్యగౌడ్, బండి శ్రీను, నవి, కాశీం, యాదయ్య, రాజు, యూత్ మండల అధ్యక్షుడు శ్రీనుయాదవ్,యువరాజ్‌గౌడ్, గణేష్ పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు : మండలంలోని ఆయా గ్రామాల్లో న్యూయర్ వేడుకలను ఆదివారం అర్ధరాత్రి ప్రజలు, యువకులు కేరితంతలు, నృత్యాలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం వేకువజామున వాకిల్లో రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్స రానికి స్వాగతం పలికారు. మండలంలోని డిండి చింతపల్లి గ్రామంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి తన స్వగృహంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలి కారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో వాసవీ, వనితాక్లబ్ ఆధ్వర్యంలోకేక్ కట్ చేస్తున్న దృశ్యం



వెల్దండలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



డిండి చింతపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

ఘనంగా శౌర్యదివస్ వేడుకలు

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : కల్వకుర్తిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా శౌర్య దివస్ వేడుకలు నిర్వహిం చారు. మహారాష్ట్ర పీష్వా 30 వేల సైన్యాన్ని 500 మంది బహుజనుల సైన్యం (మహర్ యోధులు)ఓడించిన జనవరి ఒకటి రోజును బహుజనులు గుండెల్లో ఉంచుకుని విజయోత్సవాలు జరుపుకోవాలని బీఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు. జనవరి ఒకటో తేదీన బీఆర్ అంబేద్కర్ అమరవీరుల స్థూపాన్ని దర్శించుకుని వారి వీరోచిత పోరాటాన్ని యాది చేసుకునేవారని బీఎస్పీ నాయకులు పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మ ల్లేశ్, రాజేందర్, సదానందం, రామస్వామి, వెంకటయ్య, జంగయ్య, ప్రశాంత్, ఆజనేయులు, రమేశ్ పాల్గొన్నారు.



అమరులకు నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

ఐదు మందిపై కేసు నమోదు

వంగూరు : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని 31 డిసెంబర్ రాత్రిన మండల పరిధిలోని శ్రీశైలం–హైద్రాబాద్ ప్రధాన రహదారిపై సర్వారెడ్డిపల్లి స్టేజ్ వద్ద ఎస్‌ఐ వీరాబాబు ఆధ్వర్యంలో వంగూరు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్బంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న డిండి మండలానికి చెందిన ఐదు మందిపై కేసు నమోదు చేసి వారి వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిరుపయోగంగా హైమాస్ట్ లైట్లు

కల్వకుర్తి రూరల్ : కల్వకుర్తి మండలంలోని గుండూర్, తిమ్మరాశిపల్లి, మార్చాల గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో హైమాస్ట్ లైట్లు వినియోగంలేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. గ్రామాలలోని ప్రధాన కూడలి వద్ద లక్షల రూపాయలు వెచ్చించి హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. వాటిని సరైన విధంగా గ్రామపంచామతీ లైట్ల నిర్వాహకులు సక్రమంగా నిర్వహించకపోవడంతో అవికాస్త కొంత కాలానికే మరమ్మత్తులకు గురైనాయి. మరికొన్ని గ్రామాలలో హైమాస్ట్ లైట్లు రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతుండడంతో మరమ్మత్తులకు గురికాగా వాటిని గ్రామపం చాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.లక్షలాది రూపాయ లు వెచ్చించి హైమాస్ట్‌లను ఏర్పాటు చేస్తే ఇలా నిరుపయోగంగా ఉంచడం ప్రజాధనం వృథా చేయడమేనని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నిరుపయోగంగా ఉన్న హైమాస్ట్ లైట్లను సరి చేయించాలని కోరుతున్నారు.





నూతన..
సంబురం

- కొత్త ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..
- ఉత్సాహంగా సాగిన వేడుకలు
- కిటకిటలాడిన ఆలయాలు
- జనసంద్రమైన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని 'మయూరి పార్క్'




















సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

ఏ జీవిలో ఆస్యకుహారం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహారం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

నాగర్‌కర్నూల్
ntnews.com ntngkl.com


తాడూరులో ముమ్మరంగా సాగుతున్న మురుగుకాలువ నిర్మాణ పనులు

చురుకుగా మురుగుకాలువ నిర్మాణ పనులు

తాడూరు : మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన రూ.50 లక్షలతో చేపట్టిన మురుగుకాలువ నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గత కొన్నేళ్ల నుంచి గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వ్యవసాయ పొలంలోని వర్షపు నీరంతా గ్రామంలోకి చేరుకొని ఇండ్లలోకి వెళ్లేదని, దాని వలన ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. ఈ సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ యార సుజాత ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఆయన స్పందించి నిధులు మంజూరు చేయించడం జరిగింది. వీటికి సంబంధించిన పనులను సర్పంచ్ యార సుజాత, ఉప సర్పంచ్ శేఖర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యార రమేష్‌ల సమక్షంలో ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మశన్న, కృష్ణయ్య, పర్వతాలు, మల్లయ్య, ప్రసాద్, కోటీశ్వర్, సాయిలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఇరుముడి

తాడూరు : మండల కేంద్రంలోని కొమ్ముగుట్ట దగ్గర ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొద్ది రోజుల నుంచి అయ్యప్పస్వామి దీక్షబూనిన స్వాములు గురుస్వాముల చేత ఇరుముడి కట్టుకొని శబరికి బయల్దేరి వెళ్లారు. అనంతరం భక్తులకు ఉచితంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాల పంపిణీ

తాడూరు : మండలంలోని మేడిపూర్, సిర్సవాడ గ్రామాల్లోని పశువులకు సోమవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలను వేసినట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 435 పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి కాపరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువులకు టీకాలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది రాజేష్, రమేష్, మధు, అసియాబేగంలు పాల్గొన్నారు.

టీటీయూ జిల్లా అధ్యక్షుడిగా సాయిరెడ్డి


టీటీయూ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన సాయిరెడ్డి


టీటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన అమరేంద్రసాగర్

తిమ్మాజిపేట : తెలంగాణ ఉపాధ్యాయ సంఘం (టీటీయూ) నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా తిమ్మాజిపేట మండలం లోట్లోనితండా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డిని నియమించారు. ప్రధాన కార్యదర్శిగా బిజినేపల్లి మండలం వెల్గొండ పాఠశాల హెచ్‌ఎం తూడి సుధాకర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలస్వామి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు సంఘటితం చేసిన సాయిరెడ్డి, ఉపాధ్యాయు సమస్య పరిష్కారం కోసం పనిచేశారు. అలాగే మండలంలోని పుల్లగిరి పంచాయతీలోని బండమీదితండాకు చెందిన అమరేంద్రసాగర్‌ను టీటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. వీరి ఎంపికపై మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

తెలకపల్లి : తెలకపల్లి నుంచి లింగాల వరకు నిర్మించ తలపెట్టిన డబుల్‌రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని టీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆర్ రాములు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. చాలా రోజులుగా కొనసాగుతున్న నిర్మాణాల వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు ఒక కిలో మీటరు పనులు పూర్తి మరొక కిలో మీటరు నిర్మాణ పనులు చేపట్టకుండా ఒకేసారి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఇప్పటికైనా త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని ఆయన కోరారు.


బిజినేపల్లి : పాలెంలో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు


జిల్లా కేంద్రంలో వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న యువత

నాగర్‌కర్నూల్ రూరల్ : ఆంగ్ల నూతన సంవత్సరానికి యువకులు, పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటాక కేక్‌లు కట్‌చేసి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని ఆయా కాలనీలు, మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో భాగం గా సోమవారం వివిధ దేవాలయాల్లో కూడా మహిళలు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని వేడుకున్నారు.

తూడుకుర్తిలో..

నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సగర(ఉప్పర)సంఘం ఆధ్వర్యంలో మండలంలోని తూడుకుర్తిలో సోమవారం భగీరథ మహర్షికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌బాబు, నాయకులు పెద్ద రాజన్న, భాస్కర్, రాములు, బాలపీరు, మోహన్, గంగాధర, జయరాం, మధు పాల్గొన్నారు.

భక్తుల ప్రత్యేక పూజలు

బిజినేపల్లి : మండలంలోని వట్టెం, పాలెం గ్రామాల్లోని వేంకటేశ్వర ఆలయాలు, వడ్డెమాన్‌లోని నందీశ్వర, శనైశ్వర ఆలయాల్లో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా అర్చకుల వేధ మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్వామి వారి, అమ్మవార్ల దర్శనం కోసం భారులు తీరారు. ప్రధానంగా వట్టెం వేంకటేశ్వర స్వామి దేవాలయానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా జన సంద్రోహమైంది. దీంతో గోవింద నామస్మరణలతో వెంకన్న క్షేత్రం మార్మోగింది. ఇలా ప్రతి ఆలయాల్లో నూతన సంవత్సరం సందర్భంగా చిన్న నుంచి పెద్ద వరకు ఆలయాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి రంగారెడ్డి, చైర్మన్ మనుసాని స్వామి, భక్తులు ఉన్నారు.

లక్ష్మీనర్సింహాస్వామికి అభిషేకాలు

తిమ్మాజిపేట : నూతన సంవత్సర మొదటి రోజు సోమవారం మండలంలోని అప్పాజిపల్లిలో నర్సన్న గుట్టపై ఉన్న లక్ష్మీనర్సింహ దేవాలయంలో ప్రత్యేక పూజ లు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ కార్యదర్శి చిలుక రాంచంద్రారెడ్డి, సభ్యులు రాందేవ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవి, కృష్ణయ్య, సుందరయ్య, పాపయ్య, జల్లి వెంకటయ్య, మహిపాల్, జనార్దన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకటలక్ష్మి, స్వాతి, రజిత పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను యువకులు, ప్రజలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం జనవరి 1వ తేది కావడంతో భక్తులతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు యువకులు షేర్‌భాజాలు, సౌండ్‌బాక్స్‌ల వద్ద డ్యాన్సులు చేసి కేక్‌లను కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు శుబాకాంక్షలు చెప్పుకున్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు అన్ని చర్యలు చేపట్టారు.

తెలకపల్లిలో..

తెలకపల్లి : మండలంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. చీకటి పడ్డాకా పలు కూడళ్ల వద్ద యువకులు సౌండ్ బాక్స్‌లు పెట్టుకొని నృత్యాలు చేస్తూ వేడుకలను జరుపుకున్నారు. అర్ధరాత్రి 12గంటలు కాగానే కేక్‌లు కట్ చేశారు. మండల కేంద్రంలో గతంలో ఉన్నంత జోష్ ఈ మారు కన్పించలేదు.


తిమ్మాజిపేట ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


వట్టెం దేవాలయం వద్ద బారులు తీరిన భక్తులు


వట్టెం వద్ద భక్తులతో కిటకిటలాడుతున్న దృశ్యం

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

- పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బిజినేపల్లి : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో పడిపూజ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కనకాభిషేకాన్ని ఎమ్మెల్యే మర్రి రూ.75వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు. అదేవిధంగా ఒక మెట్టు నిర్మాణం కోసం విరాళాన్ని అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. అంతకముందు అయ్యప్పస్వాములు ఆలయంలో ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పడిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప స్వామి ఆలయ నామస్మరణతో మార్మోగింది. అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కుర్మయ్య, ఎంపీపీ రాములు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, అయ్యప్ప స్వాములు, టీఆర్‌ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


అయ్యప్పస్వామి పడిపూజలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

నాగర్‌కర్నూల్ రూరల్ : విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని డీఆర్‌వో మధుసుదన్‌నాయక్ ఆకాంక్షించారు. ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా చదువుకుని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని, రాష్ట్రంలోనే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం ఫంక్షన్‌హాల్ లో సోమవారం మున్నూరుకాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్త లు మాట్లాడుతూ సంఘం బలోపేతం చేసేందుకు ప్రతి సభ్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి జనార్దన్, జిల్లా నాయకులు వెంకటస్వామి, యాదయ్య, పాపమ్మ, ఇందిరమ్మ, లావణ్య, హిమబిందు, పద్మమ్మ, ముకేష్, శివ, నారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు వెంకట్రాములు, సత్యం, రాంచందర్, గోపాల్, పాండుపాల్గొన్నారు.

12 యూనిట్ల సబ్సిడీ గొర్రెలు

తెలకపల్లి : మండలంలోని నడిగడ్డ గ్రామానికి 12 యూనిట్ల గొర్రెలు పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా గత వారం రోజులుగా జంగమోనిపల్లికి 44 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే చాలా గ్రామాలకు గొర్రెల పంపిణీ జరిగిందని, మరికొన్ని గ్రామాలకు పంపిణీ జరగాల్సి ఉందని, కర్ణాటక ప్రాంతం నుంచి గొర్రెలను తరలించినట్లు పేర్కొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం



కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి

కొత్తకోట : టీడీపీ బలోపేతానికి కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని తెలుగు మహిళ అధ్యక్షురాలు సుధా నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా ఇంట్లో కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకుని 24గంటల కరెంట్‌ను ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధనపు ప్రధాన కార్యదర్శి పాపయ్యగారి మధుసూధన్‌రెడ్డి, కిషన్‌నాయక్, కృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సత్తిరెడ్డి, సత్యంయాదవ్, ప్రేమదానం, చంద్రబాబు, శేఖర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన.. ఎమ్మెల్యే సంపత్‌కుమార్

ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సోమవారం పట్టణ కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ నివాసంలో కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ అధ్యక్షతన పార్టీ అంచెలంచెలుగా బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.జె.బాబు, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, బోయేజ్, సుభాష్ పాల్గొన్నారు.

పట్టుబడిన.. వాహనాలను తీసుకెళ్లండి

వనపర్తి క్రైం : వివిధ కేసులలో వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన వాహనాలను తీసుకెళ్లాలని ఎస్‌ఐ నాగశేఖర్‌రెడ్డి వాహనదారులకు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 లోగా వాహనాలను తీసుకెళ్లాలని చెప్పారు. లేకపోతే జిల్లా కేంద్రంలోని ఆర్‌టీవో కార్యాలయంలో వాహనాలను వేలం వేయడం జరుగుతుందని తెలిపారు.

రైతులకు మద్దతు ధర కల్పించడమే..

సర్కార్ ధ్యేయం



కందుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తున్న ఏపీసీఎస్ అధ్యక్షుడు రాముడు

అయిజ : రైతును రాజు చేయాలనే ధ్యేయంతో సీఎం కేసీఆర్ రైతులకు పలు సంక్షేమ పథకాలను అమలు చేయడంతోపాటు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తున్నదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు సంకాపురం రాముడు అన్నారు. సోమవారం నగరపంచాయతీలోని అయిజ సబ్ మార్కెట్ యార్డు ఆవరణలోని ప్రభుత్వ గోదాముల సముదాయంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. కొత్త ఏడాదిలో కందులు మార్కెట్‌కు రాక షురూ అవుతుండటంతో కొనుగోలును వేగవంతం చేసినట్లు ఆయన తెలిపారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో అయిజ మండలంలోని రైతులు పండించిన కందులను చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. కందులకు ప్రభుత్వం మద్ధతు ధర కల్పిస్తుందన్నారు. రైతులు ందులను విక్రయానికి తెచ్చేముందు నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కందులను అమ్మకానికి తెచ్చేముందు తాలు గింజలు, కల్తీ గింజలు, పొట్టు, మట్టి పెళ్లలు లేకుండా చూసుకోవాలన్నారు. ఇతరత్రా ఎలాంటి పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే నాణ్యత పెరిగి ఆశించిన మేరకు మద్ధతు ధర లభిస్తుందన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం ప్రతి క్వింటాలుకు మద్ధతు ధర రూ. 5,250 కల్పించగా, అదనంగా రూ. 200 బోనస్ అందజేస్తుందన్నారు. అయిజ మండలంలోని రైతులతోపాటు సమీపంలోని మండలాల రైతులు అయిజలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని మద్ధతు ధర పొందాలన్నారు.

- కూరగాయలు, పండ్ల తోటల సాగు..
- పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు
- నీరు, పెట్టుబడి ఆదా
- సబ్సిడీ అందిస్తున్న ప్రభుత్వం
- ఆసక్తి చూపుతున్న అన్నదాతలు



మల్చింగ్‌పై.. ఆసక్తి

ఉద్యానవన పంటల సాగులో కలుపు నివారణ సమస్య సవాలుగా మారింది. సాగులో కలుపు నివారణకే రైతులు అధిక ఖర్చును వ్యయం చేస్తున్నారు. పెట్టుబడులు పెరిగి రైతులకు లాభాలను అంతంత మాత్రంగానే సొంతం చేసుకుంటున్నారు. దీంతో వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కలుపు నివారణకు రైతులు మల్చింగ్ పద్ధతిని వినియోగిస్తున్నారు. గత ప్రభుత్వంలో 50శాతం సబ్సిడీ ఇచ్చేది. తెలంగాణ సర్కార్‌లో మల్చింగ్ విధానానికి పూర్తి సబ్సిడీ ఇస్తుండడంతో రైతులు ఆదిశగా మొగ్గుచూపుతున్నారు.

- కొల్లాపూర్, నమస్తే తెలంగాణ



మల్చింగ్ పద్ధతిలో టమోటా సాగు



మామిడితోటలో అంతర్ పంటగా మల్చింగ్ విధానంలో విత్తిన దృశ్యం

కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్, చెన్నపురావుపల్లి గ్రామాల్లో కూరగాయలు, పండ్ల తోటలను మల్చింగ్ విధానంతో రైతులు సుమారు 20 ఎకరాలకు పైగా విస్తిర్ణంలో ప్రస్తుతం సాగు చేశారు. దీంతో టమోటా, కలంగిరి తోటలను మల్చింగ్ విధానంతో సాగు చేయడంతో ఒకరిని చూసి మరొకరు రైతులు యేటాటా విస్తీర్ణాన్ని పెంచుతున్నారు. కలుపు నివారణను భరించలేక మల్చింగ్ విధానానికి ఆసక్తి చూపుతున్నారు.

మల్చింగ్ సాగు అంటే...

మొక్కల చుట్టూ వేర్ల వద్ద, మట్టి పైన ఏదేని పదార్థంతో కప్పి పెట్టడాన్ని మల్చింగ్ అంటారు. సహజంగా లభించే ఎండు గడ్డి, ఎండు ఆకులు, వరి, రంపపు పొట్టు ద్వారా కొందరు రైతులు మల్చింగ్ విధానాన్ని అవలంభిస్తుంటారు. అలా కాకుండా కృత్రిమంగా తయారు చేసే ప్లాస్టిక్ షీట్, వాడిన న్యూస్ పేపర్ ద్వారా మొక్కల వద్ద మల్చింగ్ చేయొచ్చు. ఈ విధానం వల్ల భూమిలోని తేమను రప్పించడమే కాకుండా కలుపు నివారణతో పాటు నేల కోతకు గురి కాకుండా చూడవచ్చును. మల్చింగ్ చేయడం మూలంగా రసాయన ఎరువులు సస్యరక్షణకు అయ్యే ఖర్చును 25శాతానికి పైగా ఆదా చేయొచ్చును.

మల్చింగ్‌తో లాభాలు..

- మల్చింగ్‌ను ఉపయోగించడం వల్ల మొక్క చుట్టూ భూమిలో ఉండే తేమ ఆవిరి కాకుండా వివిధ కాల పరిమితులు గల పంటలకు 30–40శాతం వరకు నీరు ఆదా అవుతుంది.
- మల్చింగ్ షీట్‌ను వాడడంతో సూర్యరశ్మి నేరుగా మొక్కకు సోకకుండా చేయడం వల్ల కిరణ జన్య సంయోగ క్రియ జరగక సుమారు 85శాతం వరకు కలుపు నివారణ అవుతుంది.
- వర్షం పడకుండా మట్టి కోతను నివారించి భూ సారాన్ని పరిరక్షించుకోవచ్చు.
- మొక్కలకు సూక్ష్మ వాతవరణ పరిస్థితులు కలగడం మూలంగా పంట ఏపుగా పెరిగి మంచి నాణ్యతతో అధిక దిగుబడులు పొందవచ్చును.

పంట కాలాన్ని బట్టి రకాలు

మల్చింగ్‌ను ఉద్యానవన పంట కాలాన్ని బట్టి మల్చింగ్ షీట్ మందంను ఎంపిక చేసుకోవాల్సి వస్తుంది. వేరుశనగ పంటకు ఏడు మైక్రాన్ల మందం మల్చింగ్ షీట్ అన్ని రకాల కూరగాయలు, స్ట్రాబెర్రీ, షుగర్‌బీట్ (3–4) నెలల వ్యవధిలోపు పంటలకు 15–20 మైక్రాన్లు, పూలు, పండ్ల తోటల మొక్కలకు (10–12) నెలల పంట కాలపు వ్యవధి లోపు, 50 మైక్రాన్లు, దీర్ఘకాలపు పంటలకు (12నెలలు పైబడిన పంటలకు) వంద మైక్రాన్ల మల్చింగ్ షీట్‌ను వాడాల్సి ఉంటుంది. అదేవిధంగా పంటల రకాలను బట్టి మల్చింగ్ షీట్ రంగులను ఉపయోగించాల్సి ఉంటుంది. టమోటా పంటలో ఎరుపు, నలుపు, ఆకుపచ్చ, సింగ్లా మిర్చిలో ఎరుపు, క్యాలిఫ్లవర్‌లో నలుపు, క్యాబేజిలో పసుపు రంగు మల్చింగ్ షీట్ వాడాలి. వేసవిలో తెలుపు రంగు, శీతాకాలంలో నలుపు రంగు షీట్ వాడితే మంచిది.



టమోటా తోటకు మల్చింగ్

మల్చింగ్‌ను ఇలా చేయాలి

మొక్కలకు లేదా పంటలకు మల్చింగ్ వేసుకునేటప్పుడు సరైన పద్ధతులను పాటించినప్పుడే మల్చింగ్‌ను ఎక్కువ రోజులు ఉపయోగించుకోవడమే కాకుండా ఆశించిన ఫలితాలు పొందారు.

- మల్చింగ్ కప్పే ముందు మొక్కకు ఇరువైపులా 5–10 సెంటి మీటర్ల లోతులో నాగలితో సాలు చేయాలి.
- కావాల్సిన సైజ్‌లో మల్చింగ్ షీట్‌ను కత్తిరించుకోవాలి. దీనిని ప్రతి వరుస మీద బిగుతుగా ఉండేటట్లు కప్పాలి.
- కప్పిన షీటును మొక్కకు ఇరువైపులా ఉన్న నాగలి సాలులోకి పోయేలా చూసి మట్టితో అంచులు కప్పి వేయాలి.
- మల్చింగ్ షీట్‌ను వేసేటప్పుడు బలవంతంగా లాగరాదు.
- షీట్‌ను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో వేయాలి.
- గాలి వేగం ఎక్కువగా ఉన్నప్పుడు మల్చింగ్ వేయరాదు.
- కూరగాయల పంటల్లో మల్చింగ్ షీట్‌ను పంట ఎత్తే ముందు కానీ మొక్కలు మొలిచిన తర్వాత కానీ వేసుకోవాలి.
- పంట విత్తే ముందు షీట్‌ను వేయాలనుకుంటే మొక్కలు వరుసలు మధ్య గల దూరాన్ని బట్టి ముందే షీట్ మీద రంధ్రాలు చేసుకోవాలి.
- ఇలాంటి షీట్‌ను ప్రతి సాలు మీద పరిచి గాలికి కొట్టుకుపోకుండా చివరన మట్టిని పోయాలి. తర్వాత రంధ్రంలో చిన్న చిన్న కట్టె పుల్లలతో ఒక్కో రంధ్రంలో 2–3 విత్తనాలు వేసి మట్టిని కప్పి పెట్టాలి.
- ఒకవేల మొక్క మొలిచిన తర్వాత మల్చింగ్ షీట్‌ను వేయాలనుకుంటే మొక్క చుట్టూ పర్చేందుకు అనుకూలంగా షీట్‌ను తగిన సైజ్‌లో కత్తిరించుకొని కప్పుకోవాలి.
- పండ్ల తోటలకు మల్చింగ్ వేసుకోవాలంటే పాదుకు తగినంతా కత్తిరించుకోవాలి. తర్వాత రంధ్రం చేస్తూ బయటికి చీలిక వేయాలి. ఆ తర్వాత ఆ చీలిక గుండా షీట్‌ను కాండం మధ్య లో వచ్చేటట్లుగా తొడిగి మట్టితో కప్పాలి. తర్వా త షీటు మధ్యలో 3–4 అర్ధ చంద్రాకరపు రంధ్రాలు చేయాలి. దీని మూలంగా నీరు భూమిలోకి ఇంకుతుంది. ఇలా మల్చింగ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.

నీటి ఆదా.. కలుపు నివారణ..



ఉద్యాన పండ్ల తోటల సాగులో రైతులు మల్చింగ్ విధానాన్ని పాటించడం వల్ల నీటి ఆదాతో పాటు కలుపును నివారించుకోవచ్చు. అలాగే పెట్టుబడులు తక్కువతో అధిక దిగుబడులు పొందే అవకాశాలు ఉన్నాయి.

– వహీద్, ఉద్యానవన శాఖాధికారి



బెండ పంటలో తెగులు సోకిన దృశ్యం

బెండలో సస్యరక్షణ చర్యలు

బెండ పంటలో రసం పీల్చే పురుగుల నివారణ

బిజినేపల్లి : బెండ పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పాలెం కేవీకేలోని హార్టికల్చర్ శాస్త్రవేత్త తులసీరాం సూచిస్తున్నారు. ప్రస్తుతం బెండ పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉందని గమనించడం జరిగింది. ప్రస్తుతం బెండ కూరగాయల పంటల్లో ఈ మాసాల్లో రసం పీల్చే పురుగులైన తెల్లదోమ, పెనుబంక పురుగులు ఆకు అడు గు భాగానికి గుంపుగా చేరి రసాన్ని పీల్చడం జరుగుతుందని, దాని ద్వారా ఆకులు వంకరగా లేదా ముడతగా మారే అవకాశం ఉంది. ఈ పురుగు మొదటి దశ లో గమనించి రైతులు డైమి థోయేటిట్ 1.5 లీటరు నీటికి లేదా ఇమిడా క్లోరిపైడ్ 3 మిల్లి లీటర్లు లీటర్లు నీటికి కలిపి పిచుకారి చేసుకోవాలి. ముఖ్యంగా బెండ పంటలో ఫల్లాకు తెగులు రాకుండా నివారించాలి. ఈ తెగులు తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెం దుతుంది. తెల్లదోమను గమనించడానికి పసుపురంగు ప్లేట్లను అమర్చుకోవాలి. పల్లాకు తెగులు ఆశించిన ప్పుడు ఈ తెగులు వచ్చినప్పుడు మొక్కలను తీసివేయాలని సూచిస్తున్నా రు. ఇలా బెండ పంటలో అనేక రకాలైన పురుగుల నివారణ కోసం స్థానిక వ్యవ సాయాధికారులను కాని, శాస్త్రవేత్తలను సంప్రదించి నివారణ చర్యలు పాటించా లి. అప్పుడే పంటల్లో అధిక దిగుబడులు పొటించవచ్చని ఆయన వివరించారు.



గుండెపోటుతో..
మాజీ ఎంపీటీసీ మృతి

గట్టు : మాజీ ఎంపీటీసీ మాచర్లకు చెందిన బండల నాగప్ప (58) గుండెపోటుతో సోమవారం ఉదయం మరణించారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృదు స్వభావి అయిన నాగన్న 2006 నుంచి 2011వరకు ఆయన మాచర్ల ఎంపీటీసీగా ఉన్నారు. ఆయన మృతిపట్ల టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులను వారు పరామర్శించారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఆనంద్ ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఆయన కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో ఉన్నారు. ఈయన మృతిపట్ల వైద్యసిబ్బంది వైద్యసిబ్బంది తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

కోనసీమను తలపిస్తున్న పాలమూరు

- దేశ చరిత్రలో ఏ సీఎం చేయని సాహసం రైతులకు 24గంటల కరెంటు
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఎల్లూరు మిషన్ భగీరథ వద్ద మోటరు ప్రారంభం



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండిగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను మూడున్నరేళ్లలో పూర్తిచేసి, అవిభక్త పాలమూరు జిల్లాలో 7.50లక్షల ఎకరాల్లో పచ్చని పంటలతో కోనసీమను తలపిస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సాయంత్రం ఎల్లూరు మిషన్‌భగీరథ వద్ద పంపుహౌస్, కలెక్షన్‌వెల్‌ను పరిశీలించిన అనంతరం మోటరును ఆన్‌చేసి నీటి పంపింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడే మంత్రి విలేకర్లతో మాట్లాడారు. తరతరాలుగా ఆవేదనకు గురై అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు దేశ చరిత్రలో ఏ సీఎం చేయని సాహసం సీఎం కేసీఆర్ చేసి రైతులకు 24గంటల విద్యుత్‌ను అందించారన్నారు. గతంలో రైతుల బోర్లు, బావులను అద్దెకు తీసుకొని ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా జరిగేదని వాటి బిల్లుల మంజూరు కోసం కాంట్రాక్టర్లు పడిన కష్టాలు అంతాఇంతా కాదన్నారు. ఎవరి ఊహలకు అందని విధంగా సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రతి ఇంటి నట్టింట్లోకి రక్షిత తాగునీటిని అందించనున్నట్లు ఆయన తెలిపారు. అవిభక్త పాలమూరు రంగారెడ్డి, నల్గొండ జిల్లాలోని 22వేల గ్రామాలకు తాగునీరు అందించటానికి 1050 వేల కిమీ మేర పైపులైన్ ద్వారా రక్షిత నీటిని అందించనున్నట్లు మంత్రి వివరించారు. ఎల్లూరు మిషన్‌భగీరథ సెగ్మెంటు నుంచి 50లక్షల మందికి రక్షిత తాగునీరు అలాగే పరిశ్రమలకు నీటి వసతి అందించటం జరుగుతున్నదన్నారు. గతంలో చాలా మంది సీఎంలు నిరంతర విద్యుత్ అందిస్తామని చెప్పి విఫలమయ్యారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయటంతో పాటు పాలమూరు ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయ, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల బీడు పొలాలు పచ్చని పంటలతో కళకళలాడతాయన్నారు. అంతకుముందు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఎగ్బాల్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజేష్, నాయకులు మహేష్, స్వామి, రహీం, బాలు, జాఫర్, చంద్రశేఖశెట్టి, నరసింహ్మా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మోటరును ఆన్ చేస్తున్న మంత్రి జూపల్లి



సోమవారం ఉదయం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి.

- కల్వకుర్తి, నమస్తే తెలంగాణ

పేదలకు చేయూతనందించాలి

- జేసీ సురేందర్‌కరణ్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ సురేందర్‌కరణ్

నాగర్‌కర్నూల్ రూరల్ : సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని జేసీ సురేందర్‌కరణ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం వాసవిక్లబ్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జేసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీక్లబ్ పేదల కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మహిళలు కూడా సంఘం ఏర్పాటు చేసుకొని సేవలందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జేసీ సతిమణీ, గాంధీ మెడికల్ కాలేజీ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మలత, వాసవీక్లబ్ అధ్యక్షుడు గంధం ప్రసాద్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి నవీన్, వనితాక్లబ్ అధ్యక్షురాలు గీత, కార్యదర్శి రాగదీప్తి, కోశాధికారి శిరీష, సీనియర్ సభ్యులు హకీం రాజేష్, వాస రమేష్, బాలాజీ, రాధాకృష్ణ, కౌన్సిలర్ బాదం రమేష్, యూత్ క్లబ్ అధ్యక్షుడు మల్లేష్, ఆవోపా అధ్యక్షుడు రాధాకృష్ణ, కొట్ర బల్‌రాం, హరిబాబు, బాదం నరేందర్, కొండూరి కిరణ్‌కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- శాయిన్‌పల్లిలో ఊరచెరువుకు మోటర్ల ద్వారా నీటి పంపిణీ ప్రారంభం

బిజినేపల్లి : నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శాయిన్‌పల్లిలో మోటర్ల సాయంతో ఊర చెరువులోకి ఎంజీకేఎల్‌ఐ నీటిని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ శివారులోని ఊర చెరువులోకి నీరు పంపిణీ చేయడం కోసం సుమారు రూ.10లక్షలు వెచ్చించి ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు, పైప్‌లైన్లు వేయించి నీటిని చెరువులోకి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందని, అందుకోసమే డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచే 24 గంటల కరెంట్ సరఫరా చేయడం ప్రారంభించిందన్నారు. ఎంజీకేఎల్‌ఐ కాలువల ద్వారా వేల ఎకరాలకు నీరందించనున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజుల కిందటే జలవిజయయాత్ర చేసి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను స్వీకరించి సంబంధిత శాఖ మంత్రి హరీశ్‌రావుకు అందించినట్లు తెలిపారు. మండలంలోని కొన్ని చెరువులకు ఎంజీకేఎల్‌ఐ నీరు అందలేదని, రాని గ్రామాలను గమనించి వాటికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ ఊర చెరువు నిండితే వంద ఎకరాల ఆయకట్టు పారుతుందన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి రైతులకు ఎకరాకు రూ.8వేల పెట్టుబడి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కుర్మయ్య, ఎంపీపీ రాములు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, సర్పంచ్ దేమ్యానాయక్, ఎంపీటీసీ సత్యం, నాయకులు ఉన్నారు.



చెరువులోకి వెళ్తున్న నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్ నాయకులు